విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:28 | volume::1, Issue::28 | సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు : 8 వెల : 3.00



## ఇంటెల్ కంపెనీలో 10% వాటా దక్కించుకున్న ట్రంప్ సర్కార్..!




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇంటెల్ సీఈవో లిప్-బూ టాన్ ను రాజీనామా చేయమని కోరిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ఆ కంపెనీలో 10% వాటాను కొనుగోలు చేయబోతోందని ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో అమెరికా ప్రభుత్వం ఇంటెల్ షేర్లలో 433.3 మిలియన్ షేర్లను 20.47 డాలర్ల చొప్పున కొనుగోలు చేసేందుకు దాదాపు 8.9 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం రూ.75వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడైంది. స్టాక్.. మార్కెట్ ధర కంటే సుమారు 4డాలర్ల తక్కువదిగా ఉంది. ఈ పెట్టుబడి భాగంగా 5.7 బిలియన్ డాలర్లు మాత్రం చిప్స్ అండ్ సైన్స్ యాక్ట్ ద్వారా గ్రాంట్స్ నుంచి వస్తుందని వెల్లడైంది. ఇక మిగిలిన3.2 బిలియన్ డాలర్లను రక్షిత చిప్ తయారీ కోసం అమెరికా ఇవ్వబడుతోంది. ట్రంప్ ఈ ఒప్పందాన్ని "అద్భుతమైన డీల్" అని అభివర్ణించారు. అలాగే లిప్-బూ టాన్ కూడా ఇంటెల్ లో కొనసాగుతారని చెప్పారు. ట్రంప్ గతంలో లిప్-బూ టాన్‌ను చైనా కంపెనీలకు అతని సంబంధాల కారణంగా కంపెనీ సీఈవో స్థానానికి అనర్హుడని విమర్శించిన సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు ఈ ఒప్పందం ద్వారా ప్రభుత్వం కంపెనీలో భాగస్వామిగా మారుతోంది. ఇప్పటికే ఇటీవల సాఫ్ట్ బ్యాంక్ కూడా ఇంటెల్‌లో 2% వాటాను కొన్న సంగతి తెలిసిందే. ఇంటెల్ ప్రస్తుతం 20వేల ఉద్యోగులను తొలగించే ప్రణాళికలో ఉంది. ఇది కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న వ్యూహాత్మక తప్పుల పరిష్కారానికి భాగంగానే ఉంది. అమెరికా ప్రభుత్వం తాజా పెట్టుబడితో సంస్థ పాలనా హక్కులు పొందకుండా, కేవలం సంస్థ అభివృద్ధికి మద్దతుగా ఈ పెట్టుబడిని పెట్టిందని తెలుస్తోంది. దీని ప్రధాన ఉద్దేశ్యం దేశంలో సాంకేతిక విద్యుత్ చిప్ ఉత్పత్తిని పెంచడం, అమెరికాకు గ్లోబల్ సాంకేతిక ఆధిక్యతను కొనసాగించడమే. ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో టెక్ పరిశ్రమపై ప్రభుత్వం ప్రో-చైనా వ్యతిరేక చర్యలకు ముందడుగు తీసినట్లు తెలుస్తోంది.

# బడి పిల్లలకు

## కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్



– ఏడాదికి రూ.లక్షన్నర పొందే ఛాన్స్ దరఖాస్తు ఇలా..

హైదరాబాద్,: దేశ వ్యాప్తంగా ఉన్న ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 2025 నోటిఫికేషన్ విడుదలైంది. యేటా విద్యార్థులకు ప్రోత్సాహకంగా కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం యశస్వి స్కాలర్‌షిప్‌ను ఈ ఏడాది కూడా అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో గుర్తింపు పొందిన పాఠశాల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ఏడాదికి రూ.75 వేలు, అలాగే 11వ, 12వ తరగలు చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ.1,25,000 వరకు ఈ స్కాలర్‌షిప్ కింద అందిస్తోంది. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షలలోపు ఉండాలి. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్ట్ 31వ తేదీ లోపు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్లో నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. 2025లో ప్రతిభకనబరచిన విద్యార్థులను మాత్రమే ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేస్తారు. ఇతర వివరాలు వెబ్‌సైట్ పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు.

### శంషాబాద్ విమానాశ్రయంలో రన్-వేపైనే


## ఆగిపోయిన విమానం




శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక లోపం కారణంగా అలయన్స్ ఎయిర్ లైన్స్ రన్-వే పైనే నిలిచిపోయింది. దింతో హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన ఈ అలయన్స్ విమానం దాదాపు గంట సేపు పైగానే రన్వేపై ఆగిపోయింది. సమాచారం ప్రకారం విమానం రన్ వేపై నుండి బయలుదేరుతుండగా మూడుసార్లు సాంకేతిక లోపం తలెత్తడంతో పైలట్ అప్రమత్తమై వెంటనే ఫ్లైట్ ను నిలిపివేశాడు. దింతో ఫ్లైట్లో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురై కిందకి దిగారు. అయితే ఈ విమానంలో సుమారు 37 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. సాంకేతిక లోపం కారణంగా విమానం దిగిన ప్రయాణికులు ఫ్లయిట్ స్టార్ట్ అయ్యే ముందు సాంకేతిక లోపాలను ముందుగా చూసుకోవడం తెలిదా అంటూ సంబంధిత ఎయిర్ లైన్స్ పై ఆందోళన వ్యక్తం చేస్తూ మండిపడ్డారు.

### మూతపడ్డ ఆన్‌లైన్ మనీ

## గేమింగ్ యాప్స్...



ఆన్‌లైన్ మనీ గేమింగ్ సర్వీసులను నిలిపివేశాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలూ ఇవ్వకుండానే వాటిని నిలిపివేయడం గమనార్హం. నిజమైన డబ్బుతో ఆడే అన్ని రకాల గేమింగ్ సేవలనూ తమ ప్లాట్‌ఫామ్‌పై నిలిపివేసినట్టు.. మై11సర్కిల్ ఆన్‌లైన్ ఫాంటసీ గేమును నిర్వహించే 'ప్లేగేమ్స్ 24/7 ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ సోషల్ మీడియా పోస్టు ద్వారా వెల్లడించింది. దిగ్గజ క్రికెటర్లు ధోనీ, రోహిత్ శర్మ, బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ వంటివారు ప్రమోట్ చేసిన డ్రీమ్11 సేవలను కూడా 'ద ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్, 2025' ఆమోదం పొందిన నేపథ్యంలో నిలిపివేసినట్టు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. తమ యాప్‌లో ఉన్న వినియోగదారుల సొమ్ము సురక్షితంగా ఉందని, యూజర్లు తమ సొమ్మును ఉపసంహరించుకోవచ్చని పోకర్‌బాజీ సంస్థ 'ఎక్స్' పోస్టు ద్వారా తెలిపింది.'గేమింగ్ బిల్లు'కు రాష్ట్రపతి ముర్ము ఆమోదం...ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లను నిషేధిస్తూ కేంద్రం రూపొందించిన 'గేమింగ్ బిల్లు'కు రాష్ట్రపతి ముర్ము శుక్రవారం ఆమోదం తెలిపారు. దీంతో, ఈ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం.. నిషేధం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తే నిర్వాహకులకు 3సంవత్సరాల జైలు, రూ.కోటి జరిమానా విధించనున్నారు. యాప్‌ల కోసం ప్రచారం చేసేవాళ్లకు కూడా రెండేళ్ల జైలు, రూ.50లక్షల జరిమానా విధిస్తారు. మరోవైపు, ఆదాయ పన్ను(ఐటీ) చట్టం-1961కి సవరణలు చేస్తూ రూపొందించిన బిల్లును కూడా రాష్ట్రపతి శుక్రవారం ఆమోదించారు. ఇది వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకిహొరానుంది.

# వచ్చే ఎన్నికల నాటికి

## ఆ పార్టీ క్లోజ్: పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్




బీఆర్ఎస్ పార్టీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కుటుంబ పోరు నడుస్తోందని.. ఆ పార్టీ మూడు ముక్కలుగా చీలిపోయిందని అన్నారు. బీఆర్ఎస్ ను నాలుగు ముక్కలు చేయాలని మరో వ్యక్తి చూస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని.. ఆ పార్టీ రాష్ట్రంలో ఎక్కడ లేదన్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉండదన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ ఉన్నది ఆ మతపిచ్చి పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. ఎవడు తప్పు చేసినా ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆదివారం కరీంనగర్? జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలో రెండో విడత జనహిత పాదయాత్ర ప్రారంభించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్?లో మహేష్ గౌడ్ మాట్లాడుతూ మన భవిష్యత్ కోసమే ఈ జనహిత పాదయాత్ర అని ప్రజల కష్టాలు తెలుసుకోవడానికే ఈ పాదయాత్ర చేపట్టామని తెలిపారు.

## పోలీసు హెలికాప్టర్‌పై దాడి

# 17 మంది మృతి





కొలంబియా దేశంలో రెండు భయానక ఘటనలు చోటుచేసుకున్నాయి. గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) రెండు వేర్వేరు ఉగ్రదాడులు జరగడంతో 17 మంది మరణించారు. అంతియోక్వియా ప్రాంతంలో కొకైన్ ఉత్పత్తికి ఉపయోగించే కోకా మొక్కల సాగును తొలగించే కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది హెలికాప్టర్‌లో బయలుదేరారు. ఈ హెలికాప్టర్‌ను లక్ష్యంగా చేసుకుని డ్రోన్‌తో మొదటి దాడికి పాల్పడ్డారు. ఈ దాడి హెలికాప్టర్‌లో భారీగా మంటలు చెలరేగేలా చేసింది. ఇక ఈ ఘటనలో 12 మంది పోలీసు అధికారులు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారని అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ దాడి ఇటీవల జరిగిన కొకైన్ పట్టివేతకు ప్రతీకార చర్యగా జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక రెండో దాడి కాలి నగరంలో మిలిటరీ ఏవియేషన్ స్కూల్ సమీపంలో జరిగింది. కారు బాంబు పేలడంతో ఐదుగురు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ రెండు ఘటనలకు కారణంగా దేశవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఈ దాడులకు మాజీ వామపక్ష ఉగ్రవాద సంస్థ అయిన ఫార్క్ లోని విపక్ష గ్రూపులు బాధ్యత వహించాయని తెలిపారు. ఈ మేరకు కారు బాంబు పేలిన ప్రాంతంలో ఒక నిందితుడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# 'కేదార్‌నాథ్' నిర్మాతలు కోయరాజులే..!



భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేదార్‌నాథ్ ఆలయం ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో ఉంది. పూర్వం ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారు. 8వ శతబ్దంలో ఆది శంకరాచార్యులు పునర్నిర్మించినట్టు పేర్కొంటున్నారు. సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ అండ్ ఇండీజినస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (తెలంగాణ)నుండి బుగ్గ కోటేశ్వర్ రావు, కాక నవ్య బృందం తమకు లభించిన తాళపత్రాల ఆధారంగా 2024 అక్టోబర్ నెలలో ఆలయ పూర్వమూలాలపై పరిశోధన చేయడం జరిగింది. కోయ గిరిజన సమాజంలో 3 నుండి 7 గొట్టుల సంబంధ బాంధవ్యాలుంటాయి. మూడోగట్టు వంశంలోని బంగారుకొండ కాటూరయ్య ముఖ్యమైన వ్యక్తి. అతని వంశమే ఈరోజు మూడవ గొట్టు కుటుంబంగా నిలబడింది. కోయ రాజులు 8వ శతాబ్ద కాలంలో రాసిన పూర్వ తాళపత్రాలు ద్వారా ఆలయ విశిష్టత గురించి తమ పరిశోధన ప్రారంభించారు. తాళపత్రాల ఆధారంగా 17 మంది గల వారి పరిశోధన బృందం ప్రయాణం హరిద్వార్ నుండి గౌరీ కుండ్‌కి సాగింది. గౌరీ కుండ్ నుండి కేదార్‌నాథ్‌కి 22 కిలోమీటర్ల దూరాన్ని హిమాలయాలలో మైనస్ 14 నుండి 5 డిగ్రీల చలిలో, అదీ రాత్రి సమయంలో దట్టమైన అడవి కొండల్లో శశిమందాకిని నది ఒడ్డునుండి కాలి నడకన తెల్లవారి 9 గంటలకు చేరుకుంది. ఈ మందాకిని 6వ గొట్టు బెరంబోయిన రాజుకు ఇష్టమైన చెల్లెలు. కాబట్టి ఈ నదికి ఆ పేరు వచ్చింది. పూజలు చేసే సందర్భంలో మందాకిని ఈ నది నుండే నీటిని కుండలో తెచ్చి శివుడికి అభిషేకం చేసిందట! కాబట్టి ఆ నదికి ఆమె పేరుతోనే స్థిరపడింది. అంటే దేశంలో నదులకు, కొండలకు పేర్లు పెట్టింది ఆదివాసీలే అనేది సుస్పష్టం.ఎటు చూసినా ఎత్తైన కొండలు, పేరుకుపోయిన మంచు ఉన్నప్పటికీ దృఢమైన స్వెటర్లతో పరిశోధక బృందం సాహసం చేసింది. పరిశోధన కేంద్రం సేకరించిన తాళపత్రాలను పరిశీలించగా.. కేదార్‌నాథ్ ఆలయం కోయరాజులు నిర్మించినట్టు ఇక్కడున్న మూడవ గొట్టు వారు రాజ్యాలు పాలించినట్టు ఉంది. దానిని నిర్ధారించడమే కోయ పరిశోధకుల లక్ష్యం. ఇక్కడ సూర్యుడు ఉదయించే సమయంలో సూర్యకిరణాలు హిమాలయ కొండలపై పడుతుంది. ఆలయం చూస్తే బంగారం రంగులో త్రిభుజాకారంలో కనిపిస్తుంది. అందుకే 3వ గొట్టు రాజు రాజ్యం కూడా బంగారుకొండ రూపంలోఉంది. కాబట్టి బంగారుకొండ కాటూరయ్య అనే పేరు వచ్చింది. 'సూర్యోదయం వేళ ఆ కొండపై బంగారం రంగులో కొండ కన్పించడం ప్రత్యక్షంగా చూశాం. ఒక పక్క మంచు పైన కూడా బంగారం రంగు కన్పించడంతో కోయల మూలం నిర్ధారణ చేసాం' అని పేర్కొంటున్నారు పరిశోధకులు. ఈ గుడి మూడవ గొట్టు వారిది. దీని నిర్ధారణ కోసం గుడిలో పరిశీలించగా.. శివలింగం ఎద్దు మూపురం ఆకారంలో ఉంది. దానిపై కూడా స్పష్టంగా లిపి ఉంది. ఈ గుడి 3వ గొట్టు వారి రాజ్యపాలనలో కట్టించింది. తన తండ్రి కాటురుడికి గుర్తుగా రెండవ కొడుకు పిడగరాజు మూగలముయ్య భార్య కట్టించారు. బేరంబోయిన రాజు భార్య వరాందేవి (కట్టుపిడియ). ఈమెని కూడా ఇక్కడ పూజిస్తున్నారు. ఎందుకంటే, మూడవ గొట్టుకి మొదటి బిడ్డను ఇచ్చివారు కాబట్టి 6వ గొట్టు వారి బొట్టు నెలవంక అయింది. అందుకనే వరాందేవి ఉన్న దగ్గర నెలవంక కన్పిస్తోంది. గుడిలో ఎక్కడ చూసినా కోయ పూర్వ లిపి ఉంది. గుడిపైన చూసినప్పుడు ఐదవ గొట్టుని తెలియజేసే గొబ్బేను పోలిన 5 గుర్తులు, అంటే బండాని గోత్రం బొట్టు త్రిశూలం ఉంది. అంటే అయిదవ గొట్టు వారి బొట్టు త్రిశూలం ఆకారం. ఈ గుడిలో సమ్మక్క తల్లి కూడా పూజలు అందుకుంటోంది. గుడి నిర్మాణం చూసినప్పుడు మూడవ గొట్టు వారి గుర్తులతో నిర్మించబడి ఉంది. గుడి నిర్మాణంలో పేర్చిన రాయి- భీమ్ శిల 3 వరుసలుగా ఉంది. గుడి కూడా రాజ్యం గుర్తు త్రిభుజాకారంలో ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా కోయ గోండు రాజ్య సంకేతంగా పేర్కొనే ఏనుగుపై సింహం కూడా అమర్చి ఉంది. అంటే ఇది కోయ రాజులు ఏర్పాటు చేసింది అని చెప్పవచ్చు. దానిపైన ఇంకొక చిన్న గుడి ఉంది. ఆ గుడిలో తుల్ మూతి, నాగులమ్మ, కాలభైరవుడు, వరాందేవి ప్రతిమలు ఉన్నాయి. పర్వతాల మీద కూడా లిపి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొత్తంగా తాళపత్రాలలో ఉన్నవన్నీ యథాతథంగా కన్పించినట్లు పరిశోధకులు చెబుతున్నారు. అదే విధంగా ఇక్కడ చిత్ర లిపి రూపంలో ఆరవ గట్టు వంశం బెరంబోయిన రాజు వరాందేవి కొడుకులు పెదరాము(కొమరం), చినరాము (మొసం), ఈదెల్ పురల్ (సోలం), మైసయ్యా (ఎట్టి), దారెల్ రాజ్ (కారం), బంగారు పాపల్(పోడెం) స్పష్టంగా ఉన్నాయి. ఈ విధంగా కేదార్‌నాథ్ మూడవ గొట్టు వారి సొంతం అని తెలుస్తోంది. ఇక్కడ ఉన్న ఆదివాసీలు కోయతెగ వారే. కోటియ, బుక్ష జన్సరిస్, రాజిస్, తారస్, రంగ్ కాస్‌గా వంటి పేర్లతో ఉన్నారు. కోయ తెగకు, కోయ భాష పుట్టుకకు మూలం ఉత్తరాంచల్ అని చెప్పవచ్చు. ఆదివాసీలు అనాగరికులు కారు. నవీన నాగరికతకు నిర్మాతలు అని చెప్పడానికి.. ఈ దేశ భూభాగాన్ని 18 దిక్కులుగా విభజన చేసి పక్రుతి ఆధారంగా పరిపాలన నడిపారు. 101 రాజ్యాలను ఈ దేశంలో కోయ గోండు రాజులు పూర్వం పరిపాలించారు. అందులో 18 శక్తిపీఠాలు కూడా ప్రకృతిని అంచనా వేయటానికి ఏర్పాటు చేశారు. ప్రస్తుత దేశంలోని చాలా పురాతన కోటలు కోయ రాజుల ఏర్పాటు చేసినవే. మగధ సామ్రాజ్యం నుండి మొదలుకొని గుప్తులు, మౌర్యులు, చోళులు, ఇక్ష్వాకులు, రాష్ట్రకూటులు పాలించిన రాజ్యాలన్నీ పూర్వం కోయ రాజులు ఏర్పాటు చేసినవే. కాలక్రమంలో ఆర్యుల చేతిలో కోయ రాజ్యాలు కోల్పోయాక, తమ మూలాలను వెతికి పట్టుకొని దట్టమైన గోదావరి లోయ అడవి ప్రాంతంలోకి వలస వచ్చి ఆదివాసీలుగా మారారు. అందుకే నేడు వేల్పు జాతరలలో పడిగె గుడ్డలో కోయరాజుల చరిత్ర డోలీవాయిద్యం ద్వారా మౌఖిక సాహిత్య రూపంలో చెప్పబడుతోంది. అది పుక్కిటి పురాణం కాదు, అది ఈదేశ మూలవాసుల చెరగని చరిత్ర. ఆవైపుగా పరిశోధనలు జరిగిన రోజు దేశంలో వాస్తవ ఆదివాసీల ఘన చరిత్ర తెలుస్తుంది.




---




# బాలలపై సోషల్ మీడియా నియంత్రణ..!

నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. కానీ రోజురోజుకు జనాలు వాటికి బానిసవ్వడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్‌లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌లో ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇయు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లల మనస్తత్వంపై తీవ్రప్రభావం చూపుతుంది. దుష్ప్రవర్తనకు కారణం అవుతున్నాయి. వీటిని నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. మరోవైపు తల్లిదండ్రులనుంచి కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుంది. పిల్లలు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెరుగుతుంది. విలువలు పతనమవుతున్నాయి.సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లలను కొన్నిసార్లు తప్పుదారి పట్టిస్తున్నాయి.సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచనశక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశంలో బాలల జనాభా కూడా అధికం. పిల్లలు సామాజిక మాధ్యమాల బారినపడకుండా చూడడం చాలా అవసరం. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం, దాని ప్రతికూల ప్రభావాల గురించి ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21 సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సామాజిక మాధ్యమాల్లో రోజురోజుకు అభ్యంతరకర వ్యాఖ్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి కట్టడికి మార్గదర్శకాలు రూపొందించండనీ అటార్నీ జనరల్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల్లో నేరప్రవృత్తి, వింతప్రవర్తన పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ డిటాచ్ చేయడం అనేది ముఖ్యమైన అంశం. వారు సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో ఓ వినూత్న తీర్మానంచేశారు. గ్రామంలోని పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ. 3,000 జరిమానా విధిస్తామని ఆంక్షపెట్టారు. ఈ సమాచారం ఇచ్చినవారికి బహుమతిగా రూ. 1,000 అందజేస్తామని కూడా ప్రకటించారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతి గ్రామంలో రావాలి. చరవాణి వ్యసనం నుంచి పిల్లలు దూరం చేయాలంటే వారిని ప్రకృతితో మమేకం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. భారత్‌లో భావప్రకటన స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ లేదు. కానీ స్వేచ్ఛ పేరుతో మితిమీరడం తగదు. పిల్లలు, యువత బాధ్యతయుత వినియోగంతో ముందుకెళ్లాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుతెరిగి నడుచుకోవాలి.



## తాటిపల్లి రవీందర్ దంపతులు రీకాన్ మహోత్సవం...




**-జాతీయ పతాకం..వాసవి మాత జెండా ఆవిష్కరణ....**
**-సార్ జాంబి సినిమా పోస్టర్ ఆవిష్కరణ.....**
**-ముఖ్యఅతిథిగా హాజరైన మానేపల్లి జ్యువెలరీ స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు తాటిపల్లి రవీందర్ దంపతుల రీకాన్ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మానేపల్లి జ్యువలరీ , స్వర్ణగిరి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు హాజరై జాతీయ పతాకం , వాసవి మాత జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు ఎల్.వి కుమార్ , వెంపటి శబరీనాథ్ లు కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి 108 సార్లు వాసవి మాత మంత్రాన్ని జపించిన తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ తాటిపల్లి రవీందర్ వాసవి క్లబ్ లో చేసిన సేవలను కొనియాడు శాలువాలతో మెమొంటోలతో సత్కరించారు. రవీందర్ తన జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంతోమందికి తన సహాయ సహకారాలు అందించాలని వారి కోరారు. ముఖ్యఅతిథి చేతుల మీదుగా సార్ జాంబి సినిమా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ చిత్ర కథానాయకుడు మాట్లాడుతూ వచ్చే నెలలో తన సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో ఇట్టి సినిమాను అందరూ వీక్షించి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతుల కూతుర్లు అల్లుళ్లు కొడుకు కోడలు మనవళు మనమరాలు రికాన్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు ప్రముఖులు తాటిపల్లి రవీందర్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ , వీరవెల్లి సతీష్ , వీరవెల్లి వీరన్న , తాళ్లపల్లి రాము , బండారి వెంకన్న , గుండా రమేష్ బాబు , నూనె కిషోర్ , బికుమల్ల కృష్ణ , జి గురుమూర్తి , పురం బద్రీనాథ్ , మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి కోసం"నటన"రాజన్ యాత్ర...



**మల్యాల, ఆగష్టు 24(మన వార్త ప్రతినిధి)**
చొప్పదండి నియోజకవర్గంలో ప్రజాహిత యాత్ర పేరిట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేస్తున్న యాత్ర కేవలం నటన కోసం మాత్రమే అన్నట్లుగా ఉందని మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఎద్దేవా చేశారు. మల్యాల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందా లేక ప్రతిపక్షంలో ఉందా అని తెలంగాణ ప్రజలు అయోమయంలో ఉన్నారని విమర్శించారు. ప్రజాహిత యాత్ర అని కాకుండా, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలో వచ్చి అమలు చేయనందుకు 'ప్రజలు క్షమించాలి' అనే పేరుతో యాత్ర చేపడితే బాగుండేదని అన్నారు. మహిళకు తులం బంగారం, ప్రతి నెల 2500, అయిదు వందలకే సిలిండర్ అని మహిళలను మోసం చేసినందుకు మహిళల పక్షాన మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు యూరియాను నల్ల బజార్ కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తూ కేంద్రాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని, రైతులు ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్ నాయకులపై మండి పడుతున్నారని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ముందస్తు అరెస్ట్




**మల్యాల, ఆగష్టు 24(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. గంగాధర మండలంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అరెస్టు చేసినట్లు వారు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, రౌతు రవి, బుచ్చన్న, మల్లారెడ్డి, నగేష్, గడ్డం రాజేశం, మిట్టపెల్లి దశరథం, దొంతరవేణి శేఖర్, అరుణ్, సంగ సత్యం తదితరులుహొఉన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్




**గంభీరావుపేట ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి..**
మండల నూతన ఎస్సైగా ఆదివారం రోజు అనిల్ కుమార్ బాధ్య తలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు వేములవాడ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించారు. గంభీరావు పేట ఎస్సైగా ఉన్న , రమాకాంత్ బోయినపల్లి బదిలీ అ య్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనిల్ కుమార్, మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటు లో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## నిబద్ధతగల నాయకుడు సురవరం...



**-సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి...**

**పెబ్బేరు.ఆగస్టు24 (మన వార్త ప్రతినిధి)**
జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికఖాయం వద్ద నివాళులు అర్పించారు.హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి గారి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.రెండు సార్లు నల్లగొండ ఎంపీగా విజయం సాధించిన సురవరం పేదల అభ్యున్నతి కోసం పనిచేశారన్నారు. ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని చెప్పారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రం మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 24(మన వార్త ప్రతినిధి రాజు)**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డితో పాటు టీపీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర ద్వారా పార్టీ నాయకులు,కార్యకర్తలలో బలమైన విశ్వాసం పెరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన,ప్రభుత్వ సంక్షేమా పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం, బ్లాక్, మున్సిపాలిటీ,మండలం, డివిజన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి...



**-పెబ్బేరు 2వ ఎస్ఐ దివ్యరెడ్డి....**

**పెబ్బేరు.ఆగస్టు24(మన వార్త ప్రతినిధి)**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పెబ్బేరు 2వ ఎస్ఐ దివ్యరెడ్డి అన్నారు.ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు.సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు.మల్టీలెవల్ మార్కెటింగ్,ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్,ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని,డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు.మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు.అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని,ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ,లు శ్రీనివాసులు,శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ బోనాల ముగింపు సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ఆగస్టు24(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం శ్రావణ మాస బోనాలు నిన్నటితో ముగిసిన సందర్భంగా బాలసముద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.తోలుత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం,కార్పొరేటర్ రావుల కోమల నాయకులు పల్లపు రాజు,రమేష్,రాధాకృష్ణ తదితరులుహొపాల్గొన్నారు.

## మైనారిటీల హక్కుల కోసం ఆవాజ్ కమిటీ...




**-ఆవాజ్ నూతన కమిటీ ఎన్నిక.....**
**-ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్....**

**పెబ్బేరు.ఆగస్టు24 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మున్సిపల్ కేంద్రలోని ఆవాజ్ మండల నూతన కమిటీని ఆదివారం ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా అబ్దుల్ ఉసేన్,ఉపాధ్యక్షులుగా నిజాం,అర్బాబ్,ప్రధాన కార్యదర్శిగా మెయిన్,సహాయ కార్యదర్శులుగా షకీల్,ఉసేన్ బాషా, కోశాధికారిగా నసీరొద్దోన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ...మైనార్టీల పేదరికం,నిరక్ష్యరాస్యత,నిరుద్యోగం,వెనుకబాటు తనం వంటి సమస్యలతో పాటు లౌకిక,ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా విశాల ప్రాతి పదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అన్నారు.మైనారిటీల హక్కుల కోసం ఆవాజ్ కమిటీ పోరాటం చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో అతీక్ ఉల్ రహేమాన్,ఎండి ఖాజా,రహమతుల్లా,అప్సర్,ఉమర్,ఇబ్రహీం,మైనుద్దీన్,మజీద్,అఫ్రోజ్,నాజియా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సీ, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**చిన్న శంకరంపేట ఆగష్టు 24 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూర్బా బాలికల పాఠశాలను, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఏఎంసీ రిజిస్టర్ ను పరిశీలించారు డిడి వివరాలు ఇప్పటివరకు నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రజలకు సోకకుండా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించేలా చూడాలన్నారు, అదేవిధంగా కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన పరిశీలించి స్టోర్ రూమ్, వంటగది, డైనింగ్ హాల్ ను పరిశీలించారు, విద్యార్థులకు అందుతున్న మెను వంటలను అడిగి తెలుసుకున్నారు, మెనూ ప్రకారం సుచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సిబ్బందికి సూచించారు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యుత్తు, త్రాగునీరు, వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా లేదా అని విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు, కేజీబీవీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలికవసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన విద్యార్థులకు సూచించారు, విద్యార్థులను పలు ప్రశ్నలు అడగడంతో విద్యార్థులు సరియైన సమాధానం చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఘనంగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం...






**-ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం...**
**-ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా ఉండాలి...**
**-ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తాం...**
**-ఆర్యవైశ్య సంఘాలు...**

**జమ్మికుంట, ఆగస్టు 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని దుబ్బ మల్లన్న దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు,పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా చిన్నారులు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన వారికి ఆర్యవైశ్యుల ప్రముఖుల చేతుల మీదుగా చేతుల మీదుగా బహుమతుల ప్రధానం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఒకచోట చేరి ఈ ఆహ్లాదకర వాతావరణం ఏర్పడటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో సేవ కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆర్యవైశ్యులు ప్రస్తుతం పలు విధాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మన ఆర్యవైశ్యులను నిలబెట్టుకొని వారిని గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఆర్యవైశ్యులు అందరం కలిసికట్టుగా ఉంటూ ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తూ, అభివృద్ధిలో సైతం ముందు సాగుదాం అని అన్నారు. స్థానిక ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎన్. నర్సన్న, ప్రధానకార్యదర్శి బాదం సురేష్ బాబు,ఆర్యవైశ్య ప్రముఖులు బచ్చు భాస్కర్,చంద రాజు,ఆర్యవైశ్య జిల్లా నాయకులు యాద సతీష్,అకినపల్లి మురళి, సుధాకర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు ముక్క మాదవి,యూత్ అధ్యక్షులు తంగళ్లపెల్లి శ్యామ్, వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అకిలాండం,అభ్యుధయ సంఘనాయకులు మరియు వివిధ ఆర్యవైశ్య నాయకులు, స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ మోసానికి బలైన అల్వాల్ సీనియర్ సిటిజన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** అల్వాల్ సర్కిల్‌లోని వెంకటాపురం డివిజన్‌కు చెందిన ఓ సీనియర్ సిటిజన్ ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాక్స్ ఓపెన్ చేసి చూడగా అందులోనుండి రెండు సబ్బు బిళ్ళలు డబ్బా నిండా పేపర్ ముక్కలు దర్శనమిచ్చాయి. ఫేస్‌బుక్‌లో "షుగర్ సెన్సెస్ ప్రో హై ప్రొసీజర్ మానిటరింగ్ డివైస్ హాట్ డీల్, బై వన్ గెట్ వన్ ఫ్రీ" అనే ప్రకటన చూసి ఆర్డర్ పెట్టారు. ఆ ప్రకటనలో 80,000 మంది సంతృప్తి చెందిన కస్టమర్లు ఉన్నారని చెప్పడంతో నమ్మి ఆర్డర్ చేసిన సీనియర్ సిటిజన్, కొరియర్ తెరవగానే షాక్‌కు గురయ్యారు. డివైస్ బదులుగా రెండు సబ్బు బిళ్లలు, పేపర్ ప్లేట్స్ కాయలు మాత్రమే పంపించారు. ఈ ఘటనతో బాధితుడు తీవ్రంగా ఆందోళన చెందగా, ఇతరులు ఇలాంటి మోసపూరిత ఆన్‌లైన్ ప్రకటనలకు బలి కాకుండా జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. అధికారులు కూడా ఇలాంటి మోసపూరిత ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గజ్వేల్ మండల ఆటో ట్రాలీ డ్రైవర్ల సమావేశం




**గజ్వేల్ ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆటో డ్రైవర్లు ఆదివారం మక్త మసన్ పల్లిలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి ట్రాలీ ఆటోలు వచ్చి మాకు పోటీగా తక్కువ రేటుతో మొక్కజొన్న ,పశు గ్రాసం ట్రాలీ ఆటోలలో తరలించి మాకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వం మా యందు దయ తలచి గజ్వేల్ లోకల్ ఆటో ట్రాలీలకు భంగం వాటిల్లకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ఆటో ట్రాలీలను ఇక్కడ నడపకుండా చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు లేని ఎడల త్వరలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు.

# మచ్చబొల్లారం దీన్ని బస్తీ ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త** మల్కాజ్గిరి నియోజకవర్గం మచ్చబొల్లారం 133 డివిజన్ పరిధి లోని దీన్ని బస్తీ 7గుడుల ప్రాంత వాసులు రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో బస్తీవాసులు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్తీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జావీద్, చెలిమెల మహేష్ తో పాటు బస్తీ వాసులు ఎం. మహేష్, బాబు బాబు, కృష్ణ, కృష్ణ తదితరులుహాపాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ దేశబోయిని నర్సింలుకు సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశ బోయిని నర్సింలు ఉస్మానియా యూనివర్సిటీ సోషయాలజీ డిపార్ట్మెంట్ లో డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివారం గజ్వేల్ లో పద్మశాలి సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ దేశబోయిని నర్సింలు కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం పద్మశాలి యువజన సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గాడిపల్లి అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, యువత సన్మార్గంలో నడవాలని,యువతను చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత,డాక్టర్ దేశబోయిని నర్సింలు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల్లో యువతను చైతన్యపరిచే విధంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గజ్వేల్ లో వివేకానంద విగ్రహం, అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించి,మంచి గుర్తింపు తెచ్చుకున్నారు,దేశ భవిష్యత్తు యువతే అంటూ ముందుకు సాగుతున్న దేశబోయిని నర్సింలు కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సబ్బని చంద్ర మౌళి,కోశాధికారి మల్లేశం,సలహాదారులు షేర్ల నర్సింలు, గాడిపల్లి ఎల్లం రాజు, దేవసాని వాసుదేవ్,విష్ణు వర్ధన్,నాగులు,మహేందర్,తలకొక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయం లో ముగిసిన శ్రావణమాసం అభిషేకాలు



**గజ్వేల్ ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని నెల రోజులుగా ప్రతిరోజు ఉదయం దంపతులచే అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు, ఆదివారం శ్రావణమాసం ముగింపు వేడుకలలో కూరగాయల రాంబాబు శిరీష దంపతులు, ఎర్రం విక్రాంత్ శ్వేత దంపతులు, గాడి పల్లి రవి చందన దంపతులు, స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్ మాట్లాడుతూ అందరికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి రోజు ఉదయం దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కైలాస ప్రశాంత్, గందె యాదగిరి, సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

# మంతూర్ గ్రామంలో ఈత చెట్లు నాటిన గౌడ సంఘం సభ్యులు



**దుబ్బాక ఆగష్టు 24 లిమనవార్త ప్రతినిధి**
వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలోమిరుదొడ్డి ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జహరుద్దీన్, సిబ్బంది గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గౌడ సంఘం ఐదు ఎకరాల భూమిలో ఒకవెయ్యి యాభై ఈత చెట్లను ఉపాధి హామీ పథకం అధ్వర్యంలో ఈత చెట్లను పంపిణి చేశారు అందులో భాగంగా గౌడ సంఘం భూమిలో చెట్లు నాటారుఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జహరుద్దీన్ మాట్లాడుతూ ఈత చెట్ల పెంపకంతో గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని అన్నారు ఈతవనం పెంచుకొని కల్లు గీసి మంచి లాభాలు గడించాలని చెప్పారు. ఈత చెట్లతో వచ్చే కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని శరీరానికి శక్తిని అందిస్తుందని రోగ నిరోధకశక్తి పెంచుతుందని ఈత కల్లుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు అలాగే మంతూరు గ్రామ గౌడ సంఘం సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపి ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో మంతూరు గ్రామ గౌడసంఘం ప్రెసిడెంట్ పాలరవీందర్ గౌడ్ గౌడసంఘం వైస్ ప్రెసిడెంట్ బండారుభూషణంగౌడ్ సంఘం డైరెక్టర్లతో పాటు గ్రామ గౌడసంఘం సభ్యులంతా పాల్గొన్నారు.

# కలకొండగ్రామంలో మృతులకుటుంబాలకు సహాయాలు చేస్తున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్




**కల్వకుర్తి. ఆగస్టు 24 మన వార్తా ప్రతినిధి**
మాడుగుల మండల కేంద్రంలోని కలకొండ గ్రామంలో ఉల్లంగొండ ఎరుకలి సాయమ్మ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కలకొండ గ్రామ చింతపల్లి వెంకటయ్య గౌడ్ సాయమ్మ కుటుంబానికి5000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామంలో ఉల్లంగొండ సాయమ్మ ఎరుకలి అకస్మాత్తుగా చనిపోవడంతో చనిపోయిన విషయం తెలుసుకొని వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతి చెందిన మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఆ కుటుంబానికి ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్‌క్లేవ్ లో సీసీ రోడ్లకు వినతి పత్రం అందజేశారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** అల్వాల్ సర్కిల్లోని మచ్చ బొల్లారం 133 డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీలో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌ను కలిసి తమ కాలనీలోని రోడ్ నంబర్లు 3, 8తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. అలాగే, లక్ష్మీనగర్ కాలనీకు చెందిన కాలనీ వాసులు కూడా తమ ప్రాంతంలో అత్యవసరంగా సీసీ రోడ్లు అవసరమైన చోట్ల పనులు చేపట్టాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంలో కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, రెండు కాలనీల వాసుల అభ్యర్థనలను సానుకూలంగా స్వీకరించినట్లు తెలిపారు. అవసరమైన సాంక్షన్లు, అనుమతులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తానని ఆయనహామీభరోసా ఇచ్చారు.

## ప్రజా సేవకుడు బెంద్రంకు ఘన సన్మానం..



**ఇల్లంతకుంట, ఆగస్టు 24 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామానికి చెందిన బి.టి.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి మండలంలోని పేద కుటుంబాల వివాహాలకు,బాధిత కుటుంబాలకు అందిస్తున్న సహాయ సహకారాలను గుర్తించి ఘన సన్మానం అందుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో శ్రీ కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి ఆశయాల మేరకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు తిరుపతి రెడ్డికి మెమెంటో అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రసంగించిన పలువురు నాయకులు,రెడ్డి సమాజ ప్రముఖులు తిరుపతి రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సామాజిక బాధ్యతతో మండలంలోని పేద కుటుంబాల వివాహాలకు చేయూతనిస్తూ,వారి సమస్యల్లో విలువైన సహాయం అందిస్తున్న ఆయన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యారసాని కమలాదేవి దశదిన కర్మలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు ప్యారసాని గౌరీ శంకర్ సతీమణి, మాజీ వార్డు మెంబర్ ప్యారసాని శ్యామ్ కుమార్ తల్లి, కీర్తిశేషులు ప్యారసాని కమలాదేవి దశదిన కర్మ నేరేడ్మెట్‌లోని జీ.కె. సరస్వతీ ఫంక్షన్ హాల్లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కమలాదేవి చిత్రపటానికి పూలమాల అర్పించి గౌరవ నివాళులు సమర్పించారు. అనంతరం ఆయన ప్యారసాని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్యారసాని కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు క్రిశాంక్, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీ.కె. హనుమంతు రావు, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, మధుసూదన్ రెడ్డి, సాయి గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మహా గర్జన విజయవంతం చేయండి..




**గంభీరావుపేట. ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి...**

ఎమ్మార్పీఎస్ నాయకులు. మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అక్టోబర్ 9న జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని, దీనికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని, ఆదివారం రోజు బీసీ కాలనీ, మరియు బరిగలగూడెం కాలనీలలో సభను విజయవంతం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బరుకుటం తిరుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇరిగి సందీప్, జిల్లా కన్వీనర్ సాడి మేళ శోభారాణి, సీనియర్ నాయకులు స్వామియేల్, పరశురాములు, తిరుపతి, ప్రవీణ్, శ్రీహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కౌకూర్‌లో రహదారి మరమ్మతులు మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో చర్యలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కౌకూర్ కాంగ్రెస్ బృందం, నాయకుడు మైనంపల్లి హనుమంత్ రావుని కలిసి కాలనీలోని దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తికి తక్షణ స్పందనగా, హనుమాన్ దేవాలయం వెనుక రహదారి, అలాగే యూనియన్ బ్యాంక్ సమీప రోడ్డులో గుంతలను పూడ్చి రహదారులను పునరుద్ధరించారు. ఇప్పటివరకు ఈ రహదారులు దారుణ స్థితిలో ఉండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే వినాయక చవితి పండుగ దృష్ట్యా భక్తులు, కాలనీవాసులు సురక్షితం ప్రయాణించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ నిరంతర సహకారం అందించిన కార్పొరేటర్ జితేంద్ర నాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ అఫ్రోజ్, అల్లి మల్లేశ్, గోమారం కేశవ్ రెడ్డి, రాగం కౌశల్ యాదవ్, అసిఫుల్లా ఖాన్, ఉత్పల్ మోహంతి, సయ్యద్ అస్లాం,కిరణ్, శివరాజ్, చందు, మనిష్, హరీష్, సామ్యూల్, సయ్యద్ సోహైబ్, సయ్యద్ అబ్బు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ ఆగస్టు 24 మన వార్త ప్రతినిధి**

యాదగిరిగుట్ట లో మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా ఆదివారం పంపిణీ చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణమును కాపాడాలని కోరారు,మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం అభిందనీయం అని వంగపల్లి అంజయ్య స్వామి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిగిళ్ళ శివ నాగేందర్ ,లంకలపల్లి శ్రీనివాస్,చందా సాయిబాబా, బెజగం శివ కుమార్,వై మోహన్,యూ నర్సింహులు,వి లక్ష్మయ్య తో పాటు నాయకులు శ్రీరామ్ మూర్తి గౌడ్,భరత్ గౌడ్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. వంగపల్లి అంజయ్య స్వామి గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం సంతోషం అని పలువురు హర్షం వ్యక్తంహాంచేశారు

## ఆదర్శ్ నగర్ మైసమ్మ దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆల్వాల్ డివిజన్‌కు చెందిన ఆదర్శ్ నగర్ కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీలోని శ్రీ మైసమ్మ దేవాలయం అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దేవాలయ అభివృద్ధి నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆదర్శ్ నగర్ కాలనీవాసులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు బదం పరుశురాం రెడ్డి, శ్యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటా:ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్‌లోని చిత్తరయ్య రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రజతోత్సవం సందర్భంగా, సుమారు రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ టూల్ రూమ్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ హాజరయ్యారు. ప్రారంభోత్సవాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే "కాలనీ అభివృద్ధిలో భాగస్వాములైన వారందరికీ నా కృతజ్ఞతలు. సమిష్టి కృషి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుంది. మల్కాజిగిరి అభివృద్ధికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను" అని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాలమల్లు, ఉపాధ్యక్షుడు బిక్షపతి గౌడ్, సంయుక్త కార్యదర్శి నారప్ప రెడ్డి, కోశాధికారి సత్యనారాయణమూర్తి, సంఘ సేవకులు డా. పట్టాభి, ఇతర కాలనీల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, డిల్లీ పరమేష్, సురేందర్ రెడ్డి, సురేష్, మోసిన్, ప్రభాకర్ గౌడ్, జమ మహేందర్, జమ్మధర్ ముత్యాలు, జనార్ధన్ తదితరులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.



## మీ సేవా కేంద్రాలు నిర్వహణకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు....



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు – 24 ( మన వార్త ప్రతినిధి )** జిల్లాలో పలు మీ సేవా కేంద్రాల నిర్వహణకు ఆదివారం రాత పరీక్ష, జిల్లా ఈ గవర్నన్స్ కమిటి సభ్యులు ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. చందుర్తి మండలం మూడపల్లి, గంభీరావుపేట, తంగళ్ళ పల్లి మండలం జిల్లెల్ల, వేములవాడ అర్బన్ మండలంతేట్టెకుంట (అగ్రహారం), ముస్తాబాద్ మండలం చీకోడ్, రుద్రంగి మండలం మానాల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఆదివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో దరఖాస్తుదారులకు రాత పరీక్షలు, జిల్లా ఈ గవర్నన్స్ కమిటి సభ్యులు ద్వారా ఇంటర్వ్యూలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశాల మేరకు అధికారులు నిర్వహించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవు




**–వరంగల్ సీపీ...**

**హనుమకొండ ఆగస్టు24(మనవార్త ప్రతినిధి):** విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా,ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు,వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు,దౌర్జన్యాలు,అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్,యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్, పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీపీసీసీ సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కూన శ్రీశైలం గౌడ్,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జరుగుతున్న కృషిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలలో బలమైన విశ్వాసం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.



## భూదేవి నగర్లో అక్రమ షెడ్ నిర్మాణంపై స్థానికుల ఆందోళన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 24 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లోని భూదేవి నగర్లో అక్రమంగా భారీ షెడ్ నిర్మాణం జరుగుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసుల తెలిపిన వివరాల ప్రకారం గల్లీలు, రోడ్లు, పబ్లిక్ ప్రదేశాలపై ఈ నిర్మాణాలు జరగడం వల్ల వాహనాల రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రజలు సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం తక్షణమే చర్యలు తీసుకుని అక్రమ షెడ్ నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...



**చిన్నశంకరంపేట, ఆగష్టు 24(మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ఎస్ కొండాపూర్ పరిధి ప్యాటగడ్డ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త గురు చరణ్ తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా నాయకుడు లింగం గౌడ్ కార్యకర్తలతో కలిసి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 5000రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సురేష్ గౌడ్, నాయకులు దశరథం, మహేష్, శ్రీను, యాదగిరి, సందీప్, తరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ మాజీ అధ్యక్షులు చిన్నారి జన్మదిన వేడుకల్లో హాజరై ఆశీర్వదన...



**ఇల్లంతకుంట, ఆగస్టు 24 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు రేగుల కార్తీక్ శిరీష కుమార్తె తొలి పుట్టినరోజు వేడుకలో శనివారం మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంతగిరి శ్రీనివాస్,బాలు టైగర్,యాస నిఖిల్,అజయ్,నవీన్,శ్రీకాంత్,హరీష్,అజయ్,నరేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక...



**చేగుంట ఆగష్టు 24(మన వార్త ప్రతినిధి)**
మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం చేగుంట శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పర్యవేక్షకులు మల్లేష్ గౌడ్, జిల్లా యువజన క్రీడల శాఖ బాధ్యులు రాజు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణ ల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, గత 8 సంవత్సరాల నుండి జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు సేవలందించిన సంఘ సేవకర్త మూడవసారి అధ్యక్షునిగా అయిత పరంజ్యోతి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులు శృతి గీత, జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్, కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శులు ఏ మహేందర్ గౌడ్, అల్లి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి రాజేందర్, ఏ ప్రవీణ్ యాదవ్, ఎండి ఇర్ఫాన్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పెంటా గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పరంజ్యోతి గుప్తా మాట్లాడుతూ మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, జిల్లా కార్యవర్గానికి అందుబాటులో ఉంటూ ఏ అవసరం వచ్చిన సంప్రదించాలని సేవా కార్యక్రమాలకు ముందు ఉంటూ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు ఉధృతం చేస్తూ యువకులలో క్రీడా నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఆయుధపరంజ్యోతిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## అదృశ్యమైన మహిళ కేసు నమోదు చేసిన పోలీసులు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 24 (మన వార్త ప్రతినిధి)**
మనోహర్ బాద్ మండలం పరిగి బండ గ్రామానికి చెందిన చింతల కవిత ,(40) ఈనెల 21వ తేదీ చిన్న శంకరం మండలం చందాపూర్ గ్రామానికి తన చెల్లి దగ్గరికి వచ్చి ఆ రోజు నుండి కనబడడం లేదని, చింతల కవితకు మతిస్థిమితం లేదని తన అన్న చింతల నగేష్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు, తన అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణగౌడ్ తెలిపారు, పై ఫోటోలో కనిపిస్తున్న మహిళ ఎక్కడైనా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు, ఈ నంబర్లకు 8712657937 పోలీస్ స్టేషన్ 8712667894 సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## నక్కలపల్లిలో సీసీ రోడ్డు కి శంకుస్థాపన చేసిన చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్



**మొయినాబాద్ ఆగష్టు 24:(మన వార్త ప్రతినిధి)**
మొయినాబాద్ మండలం లోని నక్కలపల్లి గ్రామంలో ఎంపీ (రాజ్యసభ )5 లక్షల నిధులతో నూతనంగా సీసీ రోడ్డును ప్రారంభిచారు అలాగే మంజురైనా ఇందిరమ్మ ఇంటి స్లాబ్ కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల అధ్యక్షులు మానయ్య,మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు,బకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కరణ్ కుమార్,బిక్షపతి, తొల్కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నిరంజన్ గౌడ్,కాజా పాషా,గ్రామ అధ్యక్షులు గౌరీ రవి,కృష్ణ మల్లేష్,శ్రీకాంత్, సురేష్,గణేష్,మల్లేష్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి కి

### మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం...



**రామాయంపేట ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి)** తెలంగాణ ఉద్యమ నేత బి.ఆర్.ఎస్ నాయకుడు శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి కి రామాయంపేట మున్సిపాలిటీలోని ఆధ్యా గ్రాండ్ వద్ద బిఆర్ ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి నిజాంబాద్ వెళుతున్న ఆయనకు బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. రామయంపేట మున్సిపాలిటీలో పార్టీకి పునర్వైభవం తీసుకురావాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీని గెలిపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కే అహ్మద్, హస్నుద్దీన్, రాజు యాదగిరి, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాది సారంగపాణి కన్నుమూత...



**జమ్మికుంట, ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి):**
సీనియర్ న్యాయవాది,శేషాల సారంగపాణి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకు వలిక్ శేషాల సారంగపాణి పట్టణంలో తన నివాసంలో అది ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మరణం వార్త విన్న బందువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. అండ్ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పార్టి నాయకులు గూడెపు సారంగపాణి, పొనగంటి రవీందర్, తాజమాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ మృతునికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.

# మునగ గింజలలో

## దాగున్న ఆరోగ్య రహస్యాలు



మునగ ఆకులు వాటి లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. కానీ మునగకాయల్లోని చిన్న విత్తనాలు కూడా తక్కువేమీ కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఈ విత్తనాలు మునగ కాయల నుండి వస్తాయి. శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగించబడుతున్నాయి. ఈ విత్తనాలలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, శక్తివంతమైన మొక్కల సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మునగ గింజలు ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. మన శరీర కణాలను వృద్ధాప్యం, వ్యాధుల నుండి రక్షిస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంట తగ్గుతుంది. శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. మునగ గింజలు శరీరంలో ఇన్సులిన్ లాగా పనిచేసే సమ్మేళనాలతో నిండి ఉన్నాయని, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. ఇది ముఖ్యంగా మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మునగ గింజలు మెగ్నీషియం, జింక్, ఇనుము, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాలు, నరాల పనితీరుకు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు చాలా ముఖ్యమైనవి. మునగ గింజలలో జింక్, విటమిన్ సి కనిపిస్తాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. తరచుగా వచ్చే వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే మునగ గింజలు జీర్ణక్రియకు సహాయపడతాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. మంచి బ్యాక్టీరియాను పోషిస్తాయి. ఈ విత్తనాలు ఒమేగా-3, ఒమేగా-9 కొవ్వు ఆమ్లాలను అందిస్తాయి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ముడతలను తగ్గిస్తాయి. జుట్టును బలపరుస్తాయి. మునగ గింజల నూనెలో అద్భుతమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాలు మెదడు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను ఇనుము, జింక్‌ను అందిస్తాయి. దీంతోపాటుగా జ్ఞాపకశక్తి, నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

# చక్కటి చేతిరాతతో మంచి ఉత్తీర్ణత...

- మాచనపల్లి పాఠశాలలో చేతిరాత శిక్షణ కార్యక్రమం...
- పాఠశాల విద్యాభ్యాసం నుండే చేతిరాతలో పట్టు సాధించాలి...
- అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్...



**జమ్మికుంట, ఆగష్టు 24(మనవార్త)** జమ్మికుంట పాఠశాల విద్యాభ్యాసం నుండే చేతిరాతలో పట్టు సాధించాలి, పోటీ పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చు అని అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పై అధికారుల ఆదేశాల మేరకు మాచనపల్లి %వీూఖూా% పాఠశాల యందు అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ చే చేతిరాత శిక్షణ కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాచనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేతిరాత పోటీలను నిర్వహిస్తున్నందున అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ చేతిరాతయందు దిడ్డి సతీష్ అంతర్జాతీయ చేతిరాత నిపుణులు చే మెలకువలు, పెన్ను పట్టుకునే పద్ధతి, అక్షర సక్రమంగా ఎలా రాయాలి, ఎలా కూర్చోవాలి ,అక్షర ఒకే విధంగా ఎలా రాయాలి, సులభంగా వేగంగా ఎలా రాయాలి, మొదలగు అంశాల గురించి ఆదివారం రోజు పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



శిక్ష అనంతరం దిడ్డి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు 20 నిమిషాలు చక్కగా ప్రాక్టీస్ చేసినట్లయితే 21 రోజుల్లో చక్కని చేతిరాత మీ సొంతం అవుతుందని ఆ చక్కని చేతి ద్వారా పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించుకోవచ్చు అని మరియు నోట్స్ చక్కగా ప్రిపేర్ చేసుకోవచ్చు అని తెలిపారు అలాగే చేతిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి వేణుమాధవ్, ఉపాధ్యాయులు ఎం. విజయ్ కుమార్, ఏ ఏ పి ఎస్ చైర్మన్ పి సునీత, సభ్యులు బి. రజిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిమ్మకాయ ముక్కను

## ఫ్రిజ్‌లో పెడితే ఏమవుతుంది?



నిమ్మకాయంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందం నుంచి ఆరోగ్యం వరకు దీనిని వివిధ రూపాలలో ఉపయోగిస్తారు. నాన్ వెజ్ ఉందంటే నిమ్మకాయ ఉండాల్సిందే. నిమ్మకాయ కేవలం ఆహార పదార్థాలలో రుచిని పెంచడానికి మాత్రమే కాదు.. ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిమ్మకాయను కోసి ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల కొన్ని అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని యాంటీ బాక్టీరియల్, సిట్రిక్ యాసిడ్ లక్షణాలు ఫ్రిజ్‌ను శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫ్రిజ్‌ను ఎంత శుభ్రంగా ఉంచినా కొన్నిసార్లు అందులో దుర్వాసన రావడం సాధారణం. ఇలాంటి సందర్భాలలో ఒక నిమ్మకాయను రెండు ముక్కలుగా కట్ చేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే ఆ దుర్వాసన తొలగిపోతుంది. నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ చెడు వాసనను పీల్చుకుని, ఫ్రిజ్‌లో తాజా సువాసన ఉండేలా చేస్తుంది. ఫ్రిజ్‌లో ఉంచిన కొన్ని ఆహార పదార్థాలు త్వరగా చెడిపోతుంటాయి. ఈ సమస్యను నివారించడానికి నిమ్మకాయ ముక్కలను ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆహార పదార్థాలు త్వరగా చెడిపోకుండా కాపాడతాయి. అయితే ఈ ప్రయోజనం కోసం ఎప్పుడూ తాజా, శుభ్రమైన నిమ్మకాయ ముక్కలను మాత్రమే ఉపయోగించడం మంచిది. నిమ్మకాయ ముక్కలను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల కలిగే మరో ప్రయోజనం, ఇది ఫ్రిజ్‌లోని గాలిని సహజంగా శుద్ధి చేస్తుంది. నిమ్మకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సిట్రిక్ యాసిడ్ ఫ్రిజ్‌లోని గాలిని తాజాగా ఉంచుతాయి. దీనివల్ల ఫ్రిజ్‌లో ఉండే బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా సహాయపడుతుంది.

# ఆవు పాలు, బర్రె పాలు..

## ఆరోగ్యానికి ఏది మంచిది?



మన రోజువారీ ఆహారంలో పాలు ఒక ముఖ్యమైన భాగం. అయితే ఆవు పాలు తాగాలా లేక గేదె పాలు తాగాలా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఈ రెండు రకాల పాలకు వాటి సొంత ప్రయోజనాలు ఉన్నాయి. కానీ అవి మన శరీరంపై చూపించే ప్రభావాలు వేర్వేరుగా ఉంటాయి. ముఖ్యంగా జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యానికి సంబంధించి ఏది మంచిదో తెలుసుకోవడం ముఖ్యం. ఆవు పాలు: గేదె పాలతో పోలిస్తే ఆవు పాలలో కొవ్వు, ప్రోటీన్ తక్కువగా ఉంటాయి. అందుకే అవి తేలికగా ఉండి.. సులభంగా జీర్ణమవుతాయి. ఆవు పాలలో విటమిన్ ఎ కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, కంటి ఆరోగ్యానికి చాలా మంచివి. గేదె పాలు: గేదె పాలలోకొవ్వు, ప్రోటీన్ అధికంగా ఉంటాయి. అందుకే అవి మరింత క్రీమీగా, చిక్కగా ఉంటాయి. దీనిని జీర్ణం చేయడం కొంచెం కష్టం. అయితే శక్తి, కండరాల నిర్మాణానికి ఎక్కువ ప్రోటీన్ అవసరమయ్యే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. మూత్రపిండాలకు: గేదె పాలలో అధిక ప్రోటీన్ కంటెంట్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. ఇది ఇప్పటికే బలహీనంగా ఉన్న మూత్రపిండాలకు మరింత హాని కలిగించవచ్చు. అయితే ఆవు పాలు తేలికగా ఉండటం వల్ల మూత్రపిండాలపై ఎటువంటి ఒత్తిడి ఉండదు. అందుకే వైద్యులు కిడ్నీ రోగులకు ఆవు పాలు తాగమని ఎక్కువగా సిఫార్సు చేస్తారు. జీర్ణక్రియకు: పాలు తాగిన తర్వాత బరువుగా అనిపించడం, గ్యాస్ లేదా అజీర్తి వంటి సమస్యలు ఉన్నవారికి ఆవు పాలు మంచి ఎంపిక. ఇది త్వరగా జీర్ణమవుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండి, జీర్ణ సమస్యలు లేకపోతే గేదె పాలు కూడా తాగవచ్చు.

# రోజుకో ఖర్జూరం పండు తింటే..



డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మంచివి. అందుకే వీటిని ఎక్కువగా ఆహారంలో భాగంగా తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. ముఖ్యంగా ఖర్జూరాలు శరీరానికి చాలా మంచివి. ఖర్జూరాలు.. ప్రకృతి సహజంగా లభించే తీపి పదార్థం. అంతేకాదు, ఇది పోషక విలువలకు నిలయం కూడా. రోజూ ఓ ఖర్జూరం తినడం వల్ల శరీరంలో ఎన్నో సానుకూల మార్పులు వస్తాయని నిపుణులు అంటున్నారు. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా కూడా పనిచేస్తుంది. ఖర్జూరంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరచడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాకంఉడా ఆర్థరైటిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఖర్జూరంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ బి6, ఐరన్ శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఖర్జూరాలు శరీరంలో రక్త ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. అవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా సహాయపడతాయి. అందువల్ల ప్రతిరోజూ ఓ ఖర్జూరం పండు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు, శక్తి లభిస్తాయి. ఖర్జూరంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఖర్జూరంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడతాయి. ఖర్జూరంలో లభించే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది.

# తారక్ కన్నా ఎక్కువ నష్టం హృతిక్కే..!



కనీసం యావరేజ్ అయినా సంతోషించే వాళ్ళు కానీ వార్ 2 డిజాస్టర్ కావడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా టెంపర్ నుంచి కాపాడుకుంటూ వస్తున్న సక్సెస్ ట్రాక్ ని ఈ సినిమా బ్రేక్ చేయడం డైజెస్ట్ కావడం లేదు. వరస హిట్లతో పదేళ్లకు పైగా ఫ్లాప్ లేకుండా నడిచిన జూనియర్ ఎన్టీఆర్ స్పీడ్ కు ఇది పెద్ద అడ్డంకిగా నిలిచిపోయింది. అయితే వార్ 2 ఇద్దరు హీరోల్లో ఎవరికి ఎక్కువ నష్టం జరిగిందంటే నిస్సందేహంగా హృతిక్ రోషన్ కే అని చెప్పొచ్చు. ఎందుకంటే తను వేగంగా సినిమాలు చేయడం మానేశాడు. గత పది సంవత్సరాల్లో అతను చేసింది కేవలం ఏడు సినిమాలు మాత్రమే. వాటిలో మూడు సూపర్ ఫ్లాపులు ఉన్నాయి. నెక్స్ట్ లైనప్ లో పెట్టుకున్న క్రిష్ 4కి ఎంత లేదన్నా రెండేళ్లకు పైగానే టైం పట్టేలా ఉంది. ఒకవేళ వార్ 2 బ్లాక్ బస్టర్ అయ్యుంటే క్రిష్ 4 బిజినెస్ కి చాలా హెల్ప్ అయ్యేది. కానీ ఇప్పుడు దర్శక నిర్మాత రాకేష్ రోషన్ కు నిధులు సమీకరించడం పెద్ద సవాల్ గా మారుతుంది. ఎందుకంటే మార్కెట్ కోణంలో చూసుకుంటే హృతిక్ గత సినిమాల్లో ఫైటర్ జస్ట్ హిట్ అనిపించుకోగా, విక్రమ్ వేదా దారుణంగా పోయింది. పెట్టుబడిదారులు తన విషయంలో చాలా క్యాలికులేటెడ్ గా ఉన్నారు. సో క్రిష్ 4 ఆశించిన వందల కోట్ల బడ్జెట్ మీద అనుమానాలు ముసురుకుంటాయి. జూనియర్ ఎన్టీఆర్ వైపు చూస్తే వార్ 2 పరాజయం చిన్న డెంట్ లాంటిది. ఎందుకంటే నెక్స్ట్ రాబోయే ప్రశాంత్ నీల్ మూవీకి సరిపడా బజ్ షూటింగ్ స్టేజి నుంచే వచ్చేసింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయబోయే ఫాంటసీ మూవీ గురించి నిర్మాత నాగవంశీ ఇస్తున్న హింట్లు అంచనాలను ఎక్కడికో తీసుకెళుతున్నాయి.

# ఈ మూవీ భరించలేనంత హాట్‌గా

## ఉండబోతుందంటూ సన్యా మల్హోత్రా పోస్ట్



బాలీవుడ్ యంగ్ బ్యూటీ సన్యా మల్హోత్రా 'దంగల్' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీనే బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో అమ్మడు ఓవర్ నైట్ స్టార్‌గా మారింది.ఆ తర్వాత తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. అంతేకాకుండా ఇటీవల తమిళ ఇండస్ట్రీకి సైతం పరిచయం అయింది. స్టార్ హీరో కమల్ హాసన్ 'థగ్ లైఫ్' సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం సన్యా మల్హోత్రా 'సన్నీ సంస్కారి కి తులసికుమారి'మూవీలో నటిస్తోంది. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాను ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇందులో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్నారు. అలాగే రోహిత్ సరాఫ్, మనీష్ పాల్, అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# యూత్‌ని మెస్మరైజ్ చేసే కథ



శ్రీ లక్ష్మీ ఆర్ట్స్, మీడియా 9 క్రియేషన్స్ బ్యానర్ పై నేతి శ్యామ్ సుందర్ నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ రోమియో'. ఏ రీల్ లైఫ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. మనోజ్ కుమార్ కటోకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో గురుచరణ్ నేతి, జుహీ భట్, అమిషి రాఘవ్ హీరో, హీరోయిన్స్‌గా నటించారు. ఎస్ కే ఖాదర్, నవనీత్ బన్సాలీ, కుల్దీప్ రాజ్ పురోహిత్ ముఖ్య పాత్రలను పోషించారు. చైతన్య గరికిన స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. ప్రజ్వల్ క్రిష్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను హీరోయిన్ శ్రియా శరణ్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో గురు చరణ్ నేతి మాట్లాడుతూ,'ఇదొక క్యూట్ లవ్ స్టోరీ. మనోజ్ కుమార్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. యువతను ఆకట్టుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి' అని తెలిపారు. 'ఇది చిన్న సినిమా అయినా విజువల్‌గా మాత్రం పెదసినిమా చూసిన అనుభవం కలుగుతుంది. సినిమా మొత్తం దాదాపు పూర్తయి పోయింది. ప్రస్తుతం ఆర్‌ఆర్ వర్క్ జరుగుతోంది. గురుచరణ్ చాలా ఎనర్జిటిక్‌గా నటించాడు. తన పర్ఫార్మెన్స్ అందరూ మెచ్చేలా ఉంటుంది. విజువల్‌గా మేం ఊహించిన దానికంటే డబుల్ రిజల్ట్‌ను అందించాడు సినిమాటోగ్రాఫర్ చందు' అని దర్శకుడు మనోజ్ కుమార్ అన్నారు. శ్రియా శరణ్ మాట్లాడుతూ, 'టీజర్ చాలా బాగుంది. మూవీ కూడా బ్యూటీఫుల్‌గా ఉంటుంది. ఈ కథ యూత్‌ని మెస్మరైజ్ చేసేలా ఉంటుంది. ఇందులో పార్ట్ అయిన ప్రతి ఒక్కరికి ఈ చిత్రం విజయం సాధించి, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.

# అశ్విన్ యూట్యూబ్ షోలో

## పాత సంఘటన గుర్తుచేసుకున్న ద్రవిడ్



టీమిండియా గోల్డెన్ ఎరా అంటే సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్, గంగూలీ ఉన్నప్పుడే అని చెబుతుంటారు. వీరి సాధించిన రికార్డులు చరిత్రలో నిలిచిపోయాయి. సచిన్, ద్రవిడ్ కాంబినేషన్ కూడా టీమిండియాకు ఎన్నో విజయాలను అందించింది. అయితే 2011లో జరిగిన ఓ ఇన్సిడెంట్‌ను గుర్తు చేసుకున్న రాహుల్.. అశ్విన్ యూట్యూబ్ షో కుట్టీ స్టోరీస్‌లో చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా 2011లో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన టెస్టులో ద్రవిడ్ డీఆర్ఎస్‌ను వినియోగించడంలో విఫలమయ్యాడు. అంపైర్ మీద నమ్మకం, అటు వైపు సచిన్ చెప్పడంతో డీఆర్ఎస్ తీసుకోకుండానే వెళ్లిపోయినట్లు అశ్విన్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. కన్ఫ్యూజ్ అయ్యి రివ్యూ తీసుకోనందుకు ఇప్పటికీ బాధపడుతున్నాడట!"జిమ్మీ అండర్సన్ బంతిని డ్రైవ్ చేశాను. టక్‌మంటూ ఓ పెద్ద శబ్దం వినిపించింది. కానీ బ్యాట్‌కి తగిలినట్లు నాకు అనిపించలేదు. సాధారణంగా బ్యాట్‌కి బంతి తగిలిందా లేదా అని బ్యాటర్‌కి వెంటనే తెలుస్తుంది. కానీ ఆ శబ్దం నన్ను కూడా గందరగోళానికి గురి చేసింది. నాకు తగిలినట్లు అనిపించలేదని సచిన్‌కి చెబితే.. ఏదో బిగ్ నాయిస్ వచ్చింది రాహుల్, కచ్చితంగా తగిలింది" అని అన్నాడని ద్రవిడ్ గుర్తు చేసుకున్నాడు. ఆ రోజుల్లో అంపైర్ సైమన్ టౌఫెల్ మీద అందరికీ కాస్తంత నమ్మకం ఉండేదని, అతను నిర్ణయం తీసుకున్నాడంటంటే చాలా మంది ప్రశ్నించరంటూ ద్రవిడ్ చెప్పాడు. టౌఫెల్‌పై నమ్మకం, సచిన్ మాట వినేసి డీఆర్ఎస్ తీసుకోకుండానే నడుచుకుంటూ పెవిలియన్‌కు వెళ్లిపోయాడట. "బంతి బ్యాట్‌కి అస్సలు తగలలేదు. నా షూ లేస్ బ్యాట్‌ని తాకి శబ్దం వచ్చింది. అదే అందర్నీ తప్పుదోవ పట్టించింది. ఇద్దరు మహా నటుల్లాంటి మేము కూడా ఇంతగా మభ్యపడితే, డీఆర్ఎస్ ఎప్పటికీ సులభం కానట్లే అనిపిస్తుంది" అని ద్రవిడ్ నవ్వుకుంటూ చెప్పాడు. ఇదే ఇంటర్వ్యూలో శుభమన్ గిల్‌ని ఆకాశానికి ఎత్తాడు. 2018లో ఆయన కోచ్‌గా ఉన్న సమయంలోనే భారత్ అండర్ –19 ప్రపంచకప్ గెలిచింది. ఆ జట్టులోనే ఇప్పటి టెస్టు కెప్టెన్ గిల్ కూడా ఉన్నాడు. పృథ్వీ షాతో పాటు గిల్ పేరు ఎక్కడికి వెళ్లినా వినిపించేదని చెప్పాడు. తాను కలిసే ముందుగానే ఆరుగురు కోచ్‌లు గిల్ గురించి చెప్పారని గుర్తు చేసుకున్నాడు.

# అందుకే సడెన్ రిటైర్మెంట్... అశ్విన్



టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ .. అకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ షాక్ చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. మూడో టెస్ట్ తర్వాత మీడియా ముందుకు వచ్చి తాను అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. దీంతో క్రికెట్ ప్రపంచం ఒక్కసారిగా షాక్ అయింది. ఇలా విదేశీ పర్యటన కొనసాగుతుండగానే రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అశ్విన్.. తాను ఎందుకు అలా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో వెల్లడించాడు. 'నేను అదే సరైన సమయం (రిటైర్మెంట్‌కు) అని భావించా. నా వయసు కూడా ఎక్కువైందని అనిపించింది. విదేశీ పర్యటనలకు వెళ్లడం వరకు ఓకే. కానీ తుది జట్టులో చోటు లేకుండా రిజర్వ్ బెంచ్‌కే పరిమితం కావడం నాకు నచ్చలేదు. వాస్తవానికి నేను ఇంకాస్త ముందుగానే.. అంటే 34–35 ఏళ్లలోనే వీడ్కోలు పలకాలనుకున్నా. కుటుంబంతో వీలైనంత ఎక్కువ సమయం గడిపాలని నేను అనుకోవడం కూడా ఇందుకు కారణం' అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. కాగా రవిచంద్రన్ అశ్విన్ 2010లో టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ సత్తాచాటి అగ్రశ్రేణి ఆల్‌రౌండర్‌గా మారాడు. భారత్ తరఫున 287 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్.. మొత్తంగా 765 వికెట్లు తీశాడు. టెస్టుల్లో 6 సెంచరలు సహా.. 4,394 అంతర్జాతీయ పరుగులు చేశాడు. అశ్విన్ తన కెరీర్‌లో 106 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో అత్యధికంగా 537 వికెట్లు తీశాడు. వన్డేల్లో 156, టీ20ల్లో 72 వికెట్లు పడగొట్టాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినప్పటికీ అశ్విన్.. ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సొంత రాష్ట్రం తమిళనాడులో జరుగుతున్న తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లోనూ ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026కి ముందు అశ్విన్.. సీఎస్కేను వీడనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com